తహసీల్దార్ కార్యాలయంలో డీసీ తనిఖీలు



ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న డిప్యూటీ కలెక్టర్ ఎల్లారెడ్డి, చిత్రంలో తహసీల్దార్ నయూముద్దీన్

ఖైరతాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి కనీసం మంచినీరు, టాయ్‌లెట్ల సదుపాయంతోపాటు కూర్చునేందుకు ఏర్పాట్లు కల్పించాలని డిప్యూటీ కలెక్టర్(డీసీ) ఎల్లారెడ్డి సూచించారు. ఖైరతాబాద్, మారేడుపల్లి మండల కార్యాలయాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఎల్లారెడ్డి బుధవారం ఖైరతాబాద్ మండల కార్యాలయ భవనంలోని రెండు అంతస్తుల్లో తిరిగి, సిబ్బంది పనితీరుతో పాటు సందర్శకులకు ఏర్పాట్లపై ఆరా తీశారు. తహసీల్దార్ నయీముద్దీన్‌తోపాటు సిబ్బందితో పలు అంశాలపై చర్చించి సూచనలు చేశారు. కార్యాలయంలో నోటీసు బోర్డు తప్పనిసరిగా ఉండాలని, సందర్శకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని కోరారు.

'కల్పతరు'లో సర్వసభ్య సమావేశం జరగలేదు

ఎర్రగడ్డ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని కల్పతరు అపార్ట్‌మెంట్ ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ లిమిటెడ్‌లో ఎలాంటి సర్వసభ్య సమావేశమూ జరగలేదు అని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ అడ్వకేట్ ఏఎస్.విజయ్ కుమార్, భాస్కర్ రెడ్డి, సంతోష్ గుప్తాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగిందని, అడ్ హక్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కల్పతరు సొసైటీ నియమ నిబంధనల ప్రకారం ఈనెల 14 జరిగే సర్వసభ్య సమావేశంలో ఎన్నికల విషయమై నిర్ణయం తీసుకుంటామని వారు వివరించారు.

రోడ్డును నిర్మించాలి : మాజీ ఎమ్మెల్యే

బేగంపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీనేత, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్‌లోని బ్రాహ్మణవాడిలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రెండు రోజుల్లో మట్టి కుప్పలు తొలగిస్తామని వారు చెప్పారని, అనంతరం సీసీ రోడ్డును నిర్మిస్తారని స్థానికులకు హామీ ఇచ్చారు.

పెండింగ్ పనులను పూర్తిచేయాలి

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ పనులను పూర్తిచేయాలని జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతిని కలిసి చర్చించి వినతి పత్రం అందించారు. ముఖ్యంగా బాలిరెడ్డి ప్రధాన రహదారి, నూతన సీసీ రోడ్లను వెంటనే చేపట్టాలని, ప్రారంభ దశలో ఆగిన పనులను పూర్తిచేయాలని కోరారు. స్పందించిన కమిషనర్ వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.



హరియాణా రాజ్‌భవన్‌లో గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా బుధవారం జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, ఫణిల్ కుమార్, విష్ణు కలిశారు. ఈ సందర్భంగా వీరిని దత్తాత్రేయ ఆత్మీయంగా పలుకరించి, క్షేమసమాచారం తెలుకుని, శ్రీకృష్ణుడి ప్రతిమలను బహూకరించారు. - యూసుఫ్‌గూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి)



త్వరలో రానున్న బోనాలు, మొహర్రం ఉత్సవాల సందర్భంగా ఆయా పండగల నిర్వాహకులు, పీస్‌కమిటీ సభ్యులు, మత పెద్దలతోపాటు వివిధ శాఖాధికారులు, పోలీస్ ఉన్నతాధికారులతో బుధవారం నగర కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. - హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి).

గంజాయి తాగుతున్న వ్యక్తుల అరెస్టు

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గంజాయి తాగుతున్న ముగ్గురు వ్యక్తులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్కు గేట్ నెం.9 వద్ద నిత్యం గంజాయి తాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి కేబీర్ పార్కు వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. వీరు పార్కు సమీపంలో పూలు అమ్ముతూ గంజాయి సేవిస్తున్నట్లు తేలింది. దీంతో నిందుతులు శివకుమార్, వినయ్‌కుమార్, అల్లం సాయిని అరెస్టు చేశారు.

తలనొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విపరీతమైన తలనొప్పి భరించలేక ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బంజారాహిల్స్ రోడ్‌నెం.11, ఉదయ్‌నగర్‌లో నివసించే పుట్టాకు సద్దమ్మ, లింగప్ప దంపతుల కూతురు అనురాధ కాల్‌సెంటర్‌లో పనిచేస్తోంది. కొద్ది రోజుల నుంచి అనురాధకు తలనొప్పి వస్తోంది. దీంతో ఆమెను ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించారు. వైద్యులు సిటీ స్కాన్ రాయటంతో మంగళవారం పంజాగుట్టలో చేయించి ఇంటికి వచ్చారు. నీరసంగా ఉన్న అనురాధ రూమ్‌లోకి వెళ్లి పడుకుంది. రాత్రి 8గంటలకు సిద్దమ్మ వెళ్లి తలుపుకొట్టినా పలకలేదు. దీంతో కిటికీ నుంచి చూడగా చున్నీతో ఉరేసుకుని వేలాడుతుంది. దీంతో అందరూ తలుపులు పగులకొట్టి ఆమెను కిందకు దించి 108కు ఫోన్ చేశారు. ఆమె మృతి చెందిందని వైద్య సిబ్బంది నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైకోర్టులో కేసు అంటూ నగదు మోసం

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): 'హైకోర్టు నుంచి ఫోన్ చేస్తున్నాం. నీపై పిటీషన్ ఫైల్ అయ్యింది' అని ఓ వ్యక్తి నుంచి రూ.50వేలు మోసానికి పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వెంకటగిరిలోని కృష్ణసాయివామిక నిలయంలో నివాసముండే నటుడు ఎస్ఎస్‌కే సుధాకర్‌కు 12-6-2024లో ఆటోమేటెడ్ వాయిస్ ఫోన్ వచ్చింది. దానిలో 'నీపై హైకోర్టులో పిటిషన్' దాఖలైందని ఉంది. ఆర్‌బీఐ వెరిఫికేషన్‌లో భాగంగా నగదు బదిలీ చేయాలని చెప్పటంతో మూడు దఫాలుగా రూ.50వేలు బదిలీ చేశాడు. అయినా ఇంకా డబ్బులు బదిలీ చేయాలని కోరాడు. దీంతో సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేశాడు. 28-6-2024లో మళ్లీ మెయిల్ వచ్చింది రూ.25వేలు ఆగిపోయినట్లు హోల్డ్ అయ్యాయని ఉంది. దీంతో బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వస్తావా.. న్యూడ్ ఫొటోలు పెట్టమంటావా..?

యూసుఫ్‌గూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శారీరకంగా కలవటానికి వస్తావా లేక నీ న్యూడ్ ఫొటోలు బయటపెట్టమంటావా అంటూ ఓ రియల్‌ఎస్టేట్ ఉద్యోగి మహిళను బెదిరిస్తున్న సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎర్రగడ్డకు చెందిన ఓ మహిళ మధురానగర్‌లోని రియల్‌ఎస్టేట్ కంపెనీలో విధులు నిర్వహించే దేవేందర్‌యాదవ్‌తో సన్నిహితంగా ఉంటోంది. వీరిద్దరూ పలు కంపెనీలలో కలిసి పనిచేశారు. ఈ ఏడాది మధురానగర్ సంస్థలో పనిచేసే సమయంలో ఇద్దరూ అనేక మార్లు శారీరకంగా కలిశారు. ఆమె మద్యం తాగి ఉన్న సమయంలో దేవేందర్ యాదవ్ ఆమె నగ్నఫొటోలు తీశాడు. అయితే ఆమెకు రావాల్సిన రూ.75వేలు సంస్థ నుంచి రాకపోవటంతో ఆమె ఉద్యోగం మానేసింది. ఇటీవల దేవేందర్ ఆమె నగ్నఫొటోలను పంపి, వచ్చి కలుస్తావా లేకుంటే అందరికీ ఈ ఫొటోలు పెట్టమంటావా అంటూ బెదిరిస్తున్నాడు. దీంతో ఆమె మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని మోసం

యూసుఫ్‌గూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసిన వ్యక్తిపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రహ్మత్‌నగర్‌లో నివసించే గోవిందు డైలీ లేబర్. ఇతడికి ఇందిరానగర్‌కు చెందిన నర్సింహా అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు రాజకీయంగా పలుకుబడి ఉందని ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన గోవింద్ రూ.50వేలు ఇవ్వటమే కాకుండా తనకు తెలిసిన మరో ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.1.5లక్షలు ఇప్పించాడు. ఎంతకాలం గడిచినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాకపోవటంతో తమ డబ్బు తిరిగి ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

- నత్త నడకన ఏర్పాట్లు
- నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ
- ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం నిరీక్షణ



ఖాళీ కట్టెలతో దర్శనమిస్తున్న స్వాగత తోరణాలు

అమీర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న వైభవంగా జరుగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణంకు సంబంధించిన ఏర్పాట్లు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఆలయ అధికారుల అవగాహన లోపం, ప్రజా ప్రతినిధుల పట్టింపులేమి వెరసి కల్యాణానికి 15 రోజుల ముందు నుంచే ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లు చకచక జరుగాల్సి ఉండగా ఎలాంటి ప్రచారాల ఆర్భాటాలు లేకుండా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాల్సిన వాటర్ వర్క్స్ అధికారులు బుధవారం ప్రారంభించారు. నెమ్మదిగా కొనసాగిస్తూ మురుగు వ్యర్థాలను రోడ్లపైనే పడవేస్తున్నారు. ఇకపోతే బల్కంపేట ఓళీ క్రాస్ స్కూల్‌కు వెళ్లే రహదారి నుంచి ఎస్ఎస్ బేకరీ వరకు మధ్యలో ఉన్న డివైడర్లలోని చెట్ల కొమ్మలను నరికి నడి రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా పడవేస్తున్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మృతి చెందడంతో నెల రోజుల వరకు ఆయన ఎలాంటి దైవ కార్యాలయాలకు వచ్చే వీలు లేకుండా పోయింది. దీంతో పలు శాఖల అధికారుల మధ్య సమన్వయం కొరవడింది. రోడ్ల భవనాల శాఖ అధికారులు సైతం ఈ పనులపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ తూతూ మంత్రంగా ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించి ఆ పై పెద్దగా పట్టించుకుపోవడంతో ఇక్కడ ఏర్పాట్లు మందకోడిగా సాగుతున్నాయి.

నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ

ఎల్లమ్మ కల్యాణానికి 15 రోజుల ముందే ఉత్సవ కమిటీ ప్రారంభం కావాల్సి ఉండగా నేటికీ దాని ఊసేలేకుండాపోయింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యదవ్ ఈ కమిటీని ముందస్తుగా ఏర్పాటుచేసి వారివారి బాధ్యతలను అప్పగిస్తూ నిరంతరం పర్యవేక్షించేవారు. ఈ సారి మాత్రం కేవలం 15 మందితోనే ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి వారి జాబితాను నేటికీ ప్రకటించలేదు. దీంతో అయోమయం నెలకొంది. ఈ కమిటీని ప్రకటించేందుకు దేవాదాయ శాఖ అధికారులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు.

కల్యాణం టికెట్లపై అయోమయం

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే దంపతుల కోసం ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు దీని టికెట్ ధరను రూ.2,500గా నిర్ణయించి విక్రయించేవారు. ఈసారి మాత్రం ఎన్ని టికెట్లు ఖరారు చేశారు. ఎంత మంది భక్తులకు విక్రయించారనే స్పష్టతలేకుండా పోయింది. స్థానికులు వెళ్లి తమకు కల్యాణ టికెట్లు కావాలని కోరితే పూర్తిగా విక్రయించినట్లు చెబుతున్నారు. దీంతో ఈవో, సుపరింటెండెంట్‌తో గొడవ పడుతున్నారు. ఇకనైనా ఇన్‌చార్జిమంత్రి పొన్నం ప్రభాకర్ రంగంలోకి దిగి ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై దృష్టిసారించి, ఉత్సవ కమిటీ ఏర్పాటుకు ఆమోదముద్ర వేయాలని పలువురు స్థానికులు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

చకచకా ఖైరతాబాద్ గణపతి పనులు

- వేగంగా షెడ్డు, వెల్డింగ్ పనులు
- ఈసారి 60 రోజుల్లో పూర్తి

ఖైరతాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వైభవంగా జరిగే గణపతి ఉత్సవాలు సమీపిస్తుండడంతో ఖైరతాబాద్ గణపతి విగ్రహ తయారీ పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రతియేటా షెడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరమే వెల్డింగ్ పనులు ప్రారంభమయ్యేవి. ఈసారి ఉత్సవ కమిటీ రెండు గ్రూపులుగా ఏర్పడడం, ఎవరికి వారే ఈసారి ఉత్సవాలు జరుపుతామని భీష్మించడంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జోక్యం చేసుకున్నారు. దీంతో ఇరువర్గాల నుంచి 21 మందితో అడ్‌హాక్ కమిటీ వేసి దాని ఆధ్వర్యంలో ఉత్సవాలు జరపాలని నిర్ణయానికి వచ్చారు. ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కావడంతో ప్రతియేటా 100 రోజుల పాటు జరిగే విగ్రహ తయారీ పనులు ఈసారి 60 రోజుల్లో పూర్తి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వినాయక ప్రాంగణానికి 3 రోజుల క్రితమే షెడ్డు కర్రలు రాగా మంగళవారం విగ్రహ తయారీ కోసం వాడే స్టీలు వచ్చింది. సమయం తక్కువగా ఉండడంతో ఓవైపు షెడ్డు పనులతో పాటే మరోవైపు విగ్రహ తయారీ కోసం స్టీలుతో వెల్డింగ్ పనులు ప్రారంభించారు. ఎంతటి భారీ గాలులతో వర్షాలు వచ్చినా తట్టుకునేలా షెడ్డు నిర్మాణాన్ని ఆదిలాబాద్ మంచిర్యాలకు చెందిన నర్సయ్యతో పాటు 22 మంది నిపుణులు వేస్తున్నారు. దానికోసం వాడే నాటుకర్రలను నర్సాపూర్ నుంచి 3లోడ్‌లను వేర్వేరు పరిమాణంతో తెప్పించారు. వెల్డింగ్ పనులను మచిలీపట్నంకు చెందిన నాగబాబుతోపాటు 14 మంది నిపుణులు నిర్వహిస్తున్నారు. పనులను ఎక్కువ మంది కళాకారులను వినియోగించి చేస్తామని, వినాయకచవితికి ఒకరోజు ముందే పూర్తిస్థాయిలో తయారు చేస్తామని ప్రధాన శిల్పి చినస్వామి రాజేంద్రన్, ఉత్సవ కమిటీ కన్వీనర్ సందీప్ రాజ్ తెలిపారు.



వినాయక ప్రాంగణంలో షెడ్డుతోపాటు వెల్డింగ్ పనులు జరుగుతున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

కాంగ్రెస్ వాగ్దానాలను అమలు చేయాలి

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ అభయహస్తంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గుర్రాల మల్లేశంముదిరాజ్, ప్రధానకార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభ నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ బీసీ-డి గ్రూపు నుంచి బీసీ-ఏలోకి మార్చాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీకి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని, చెరువు కుంటలపై, మత్స్య సంపదపై తమకు, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా ద్రోహి కాంగ్రెస్

మహిళల సంతకాల సేకరణ చేసిన బీజేపీ

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలోతొక్కి, రోజుకో కొత్త కథ చెపుతూ కాలయాపన చేస్తోందని, మహిళాద్రోహి కాంగ్రెస్ అంటూ జూబ్లీహిల్స్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు డొంగారి రాజకళ ఆధ్వర్యంలో సిద్ధప్ప హోటల్ వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. ఎలక్షన్‌లకు ముందు మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామని, కొత్తగా పెళ్లిచేసుకునే వారికి లక్షరూపాయలతో పాటు తులం బంగారం, కాలేజీకి వెళ్లే మహిళలకు స్కూటీ అంటూ వాగ్దానాలు చేశారని, అవి నేటికీ అమలుకు నోచుకోలేదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా ప్రధానకార్యదర్శి కొత్త నీరజ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ మెడలు వంచి వెంటనే హామీలు నెరవేర్చాలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు ముద్దంగుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రమ్య, మారెమ్మ, లక్ష్మీనరసమ్మ, నాగలక్ష్మి, లక్ష్మక్క, కుమారి, పారిజాతం, ఇందిరపాల్గొన్నారు.

బస్తీ దవాఖానా పక్కన వ్యర్థాలను తొలగించాలి

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ యాదగిరినగర్ బస్తీ దవాఖానా పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు బుధవారం వ్యర్థాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సీపీఎం చేపట్టిన బస్తీబాటలో భాగంగా పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, సీనియర్ నాయకులు సీహెచ్ చంద్రశేఖర రావు, నాయకులతో కలిసి బస్తీలో పర్యటించారు. వెంటనే వ్యర్థాలను తొలగించాలని, రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



దవాఖానా వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు

ఆమ్రపాలిని కలిసిన విజయారెడ్డి

ఖైరతాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంనగర్‌లో ఇటీవలే స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ స్థలంలో స్థానిక ప్రజల ఉపయోగార్థం కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి కోరారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమ్రపాలిని ఆమె బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చినట్లు విజయారెడ్డి తెలిపారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జూలై (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా సైఫాబాద్ పరిధిలోని పలుప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రేమానంద్‌పాయ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అనంద్‌నగర్ ఎస్బీఐ, అనంద్‌నగర్ ఎఫ్‌ఓసీ ఎదురుగా లక్ష్మీఅపార్ట్‌మెంట్, పోస్ట్ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

బోనాల పండుగకు ఇబ్బందులు ఉండొద్దు

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి అన్నారు. బోనాల పండుగ ప్రత్యేక బడ్జెట్ నుంచి మంజూరైన రూ.35 లక్షలతో డివిజన్‌లోని తుమ్మలబస్తీ నాసర్ స్కూల్ నుంచి గండమ్మ దేవాలయం వరకు నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ చరణ్, బస్తీవాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న పరిణయ వస్త్ర ప్రదర్శన

- కొలువు తీరిన ఆకర్షణీయమైన డిజైన్లు
- నేటితో ముగియనున్న వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఆకర్షణీయమైన డిజైన్లతో శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో మూడురోజుల క్రితం ప్రారంభించిన పరిణయ హై ఫై వెడ్డింగ్ కలెక్షన్ వస్త్రప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శనలో పలు రాష్ట్రాలకు చెందిన సరికొత్త ఫ్యాషన్ డిజైన్లు కొలువుదీరాయని, ప్రదర్శన జూలై 4 వ తేదీ రాత్రి 9 గంటలతో ముగుస్తుందని పరిణయ ఈవెంట్స్ నిర్వాహకులు వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పలు నగరాల నుంచి సుమారు 90 మంది మాస్టర్ వీవర్స్ వారి ఉత్పత్తులను ఇక్కడ షోకేష్ చేస్తున్నారని తెలిపారు. 1.50లక్షల డిజైన్లు ఇక్కడ అందుబాటులోకి ఉన్నాయన్నారు. హైదరాబాదీలకు ఒన్‌స్టాప్ సొల్యూషన్‌గా అన్ని రకాల వెడ్డింగ్ యాక్సరీస్‌ను ఇక్కడ ప్రదర్శిస్తునట్లు తెలిపారు. ప్రదర్శనలో హైదరాబాద్, ముంబై, బెంగళూరు, ఢిల్లీ, జైపూర్, కోల్‌కత్తా, గుజరాత్, చెన్నై తదితర ప్రాంతాలకు చెందిన డిజైన్లు తయారుచేసిన కాంజీవరం, బంజారస్, జరీకోట, పత్నీస్ తదితర కలెక్షన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రదర్శన ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.



పరిణయ వస్త్ర ప్రదర్శనలో కొలువుదీరిన స్టాల్స్

తెలంగాణ స్టార్టప్‌లకు అంతర్జాతీయ మార్కెట్

"టీ కన్సల్ట్" సేవలను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆవిష్కరణలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు "టీ కన్సల్ట్" పేరుతో సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. టీహబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, టీహబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్, టీకన్సల్ట్ చీఫ్ సందీప్ కుమార్ ముక్తలతో కలిసి "టీ కన్సల్ట్" సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ టీ కన్సల్ట్ ద్వారా తెలంగాణ స్టార్టప్‌లు అంతర్జాతీయ గుర్తింపు, నిధులు, మార్కెటింగ్, మద్దతు, కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. తెలంగాణ స్టార్టప్‌లకు ఇది మంచి అవకాశమన్నారు. టీకన్సల్ట్ చీఫ్ సందీప్‌కుమార్ మక్తల మాట్లాడుతూ స్థానిక ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిని అందుకునేందుకు, ఆయా దేశాల ప్రమాణాలకు తగినవిధంగా చేర్చేందుకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో కిషోర్ పుల్లూరి, రాజీవ్ రావులపాటి, ఈశ్వర్ కోట, టీ హబ్ ఉపాధ్యక్షుడు తాలుక శ్రీనివాస్‌తోపాటు టీ కన్సల్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలేజీ లైబ్రేరియన్లకు పదోన్నతి కల్పించాలి

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రేరియన్స్‌గా సంవత్సరాల తరబడి పనిచేస్తున్న తమకు ఇంత వరకు పదోన్నతి దక్కలేదని తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లైబ్రేరియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.బాలు నాయక్, ప్రధానకార్యదర్శి శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాంను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కలిసి, వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని కోదండరాం హామీ ఇచ్చారని వారు తెలిపారు. వారి వెంట అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్.మంజు నాయక్, ఫైనాన్స్ సెక్రటరీ జి.రాములునాయక్, జాయింట్ సెక్రటరీ కె.సరస్వతి, మహిళావిభాగం కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో

భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

- ఉత్తర్వులు జారీ చేసిన నగర కొత్వాల్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పలువురు పోలీసు అధికారులు ఏసీబీకి పట్టుబడడం, పలువురిపై అవినీతి ఆరోపణలు రావడంతో ప్రక్షాళన చేసే దిశగా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా భారీగా బదిలీలు చేస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కె.చంద్రశేఖర్	ఎస్‌బీ(స్పెషల్ బ్రాంచి)	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ
పి.లక్ష్మీకాంత్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ	మల్టీజోన్-2
ఎ.ఆంజనేయులు	ఎస్‌హెచ్‌ఓ తుకారంగేట్	సీసీఎస్ డీడీ
జి.నాగరాజు	ఐటీసెల్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి
సుంకరి విజయ్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి	సరెండర్
డి.మధుసూదన్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్	వెస్ట్‌జోన్ పీసీఆర్
వై.అజయ్‌కుమార్	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్
టి.కొమరయ్య	డీటీసీ, నల్గొండ	ఎస్‌బీ
ఎస్.సుధీర్‌కుమార్	వెస్ట్‌జోన్ పీసీఆర్	సరెండర్
చుక్కపల్లి పరుశురాం	ఎస్‌బీ	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్
జి.గౌరీదేవి	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్	సరెండర్
మహ్మద్ ఆసిఫ్	డీఐ టప్పాచబుత్ర	ఎస్‌హెచ్‌ఓ కాలపత్తర్
రౌతు గోపీ	ఎస్‌హెచ్‌ఓ నాంపల్లి	డీఐ టప్పాచబుత్ర
కె.మహేశ్	ఎస్‌హెచ్‌ఓ గోషామహల్(ట్రాఫిక్)	సరెండర్
టి.అశోక్‌కుమార్	సీసీఎస్ మహబూబ్‌నగర్	ఎస్‌హెచ్‌ఓ మలక్‌పేట్(ట్రాఫిక్)
జి.సైదులు	మల్టీజోన్-2	డీఐ చాదర్‌ఘాట్
ఎస్.సైదులు	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్	మల్టీజోన్-2
ఎం.రాజు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్
పి.సురేశ్	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
బి.నర్సయ్య	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
ఇ.వెంకటరెడ్డి	ఎస్‌హెచ్‌ఓ ఉప్పల్(ట్రాఫిక్)	ట్రాఫిక్ అడ్మిన్
యు.శ్రీనివాసులురెడ్డి	మల్టీజోన్-2	ట్రాఫిక్ అడ్మిన్
పి.మహేందర్	మల్టీజోన్-2	డీఐ మంగళ్‌హాట్
బి.రవికిరణ్	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ
ఎం.శంకర్	టీజీ సీఅండ్‌సీసీ	ఎస్‌హెచ్‌ఓ, తుకారాంగేట్
ఎం.అప్పలనాయుడు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ, నాంపల్లి
ఎంఎస్ ఆనంద్‌కుమార్	ట్రాఫిక్ పీఎస్ నల్గొండ	డీఐ, సైదాబాద్
కె.కొండలరెడ్డి	డీఐ సైదాబాద్	మల్టీజోన్-2
వై.రామలింగారెడ్డి	డీఐ ఖైరతాబాద్	మల్టీజోన్-2
బి.శంకర్	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
ఎస్.రాఘవేంద్ర	ఎస్‌బీ	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్
జాకీర్ హుస్సేన్	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్	మల్టీజోన్-2
కెఎన్ ప్రసాద్‌వర్మ	పీసీఆర్ సౌత్‌జోన్	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్
డి.వెంకట్ రెడ్డి	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్	ఎస్‌బీ
కె.సైదులు	సైబర్ క్రైమ్స్	టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్
ఎం.రామక్రిష్ణారెడ్డి	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
సీతారాములు	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

● ఉత్తర్వులు జారీ చేసిన నగర కొత్వాల్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పలువురు పోలీసు అధికారులు ఏసీబీకి పట్టుబడడం, పలువురిపై అవినీతి ఆరోపణలు రావడంతో ప్రక్షాళన చేసే దిశగా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా భారీగా బదిలీలు చేస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కె.చంద్రశేఖర్	ఎస్‌బీ (స్పెషల్ బ్రాంచి)	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ
పి.లక్ష్మీకాంత్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ	మల్టీజోన్-2
ఎ.ఆంజనేయులు	ఎస్‌హెచ్‌ఓ తుకారంగేట్	సీసీఎస్ డీడీ
జి.నాగరాజు	ఐటీసెల్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి
సుంకరి విజయ్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి	సరెండర్
డి.మధుసూదన్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్	వెస్ట్‌జోన్ పీసీఆర్
వై.అజయ్‌కుమార్	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్
టి.కొమరయ్య	డీటీసీ, నల్గొండ	ఎస్‌బీ
ఎస్.సుధీర్‌కుమార్	వెస్ట్‌జోన్ పీసీఆర్	సరెండర్
చుక్కపల్లి పరుశురాం	ఎస్‌బీ	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్
జి.గౌరీదేవి	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్	సరెండర్
మహ్మద్ ఆసిఫ్	డీఐ టప్పాచబుత్ర	ఎస్‌హెచ్‌ఓ కాలపత్తర్
రౌతు గోపీ	ఎస్‌హెచ్‌ఓ నాంపల్లి	డీఐ టప్పాచబుత్ర
కె.మహేశ్	ఎస్‌హెచ్‌ఓ గోషామహల్(ట్రాఫిక్)	సరెండర్
టి.అశోక్‌కుమార్	సీసీఎస్ మహబూబ్‌నగర్	ఎస్‌హెచ్‌ఓ మలక్‌పేట్(ట్రాఫిక్)
జి.సైదులు	మల్టీజోన్-2	డీఐ చాదర్‌ఘాట్
ఎస్.సైదులు	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్	మల్టీజోన్-2
ఎం.రాజు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్
పి.సురేశ్	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
బి.నర్సయ్య	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
ఇ.వెంకటరెడ్డి	ఎస్‌హెచ్‌ఓ ఉప్పల్(ట్రాఫిక్)	ట్రాఫిక్ అడ్మిన్
యు.శ్రీనివాసులురెడ్డి	మల్టీజోన్-2	ట్రాఫిక్ అడ్మిన్
పి.మహేందర్	మల్టీజోన్-2	డీఐ మంగళ్‌హాట్
బి.రవికిరణ్	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ
ఎం.శంకర్	టీజీ సీఅండ్‌సీసీ	ఎస్‌హెచ్‌ఓ, తుకారాంగేట్
ఎం.అప్పలనాయుడు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ, నాంపల్లి
ఎంఎన్ ఆనంద్‌కుమార్	ట్రాఫిక్ పీఎస్ నల్గొండ	డీఐ, సైదాబాద్
కె.కొండలరెడ్డి	డీఐ సైదాబాద్	మల్టీజోన్-2
వై.రామలింగారెడ్డి	డీఐ ఖైరతాబాద్	మల్టీజోన్-2
బి.శంకర్	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
ఎస్.రాఘవేంద్ర	ఎస్‌బీ	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్
జాకీర్ హుస్సేన్	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్	మల్టీజోన్-2
కెఎన్ ప్రసాద్‌వర్మ	పీసీఆర్ సౌత్‌జోన్	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్
డి.వెంకట్ రెడ్డి	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్	ఎస్‌బీ
కె.సైదులు	సైబర్ క్రైమ్స్	టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్
ఎం.రామక్రిష్ణారెడ్డి	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
సీతారాములు	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ




దేవాదాయ అర్చక ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ

ఏపీ నుంచి రావాల్సిన రూ.1000 కోట్లు వసూలు చేయాలి

● తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ డిమాండ్

రాంనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీఎంలు ఈ నెల 6వ తేదీన భేటీ అవుతున్న నేపథ్యంలో ఉభయ రాష్ట్రాల విభజన చట్టంలో ప్రతిపాదించిన విధంగా ఏపీ నుంచి తెలంగాణ దేవాదాయ శాఖకు రావాల్సిన బకాయిలు రూ.1000 కోట్లు వసూలు చేయాలని తెలంగాణ అర్చక, ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. బుధవారం అడిక్‌మెట్‌లో ఆంజనేయస్వామి దేవాలయంలో కొండూరి కృష్ణమాచారి అధ్యక్షతన జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ధార్మికపరిషత్ ఏర్పాటు చేయాలని, పదవీ విరమణ చేసిన ప్రతి అర్చకుడికి రూ.10లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని, పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన అర్చకుడికి, ఉద్యోగికి రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతిపాదించిన 190 ఈవో పోస్టులను భర్తీ చేసి దేవాదాయ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. అర్చక ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాండూరి కృష్ణమాచార్యులు, అర్చక కన్వీనర్ పి.రవీంద్రచారి, కో-కన్వీనర్ బద్రినాథాచార్యులు, జాయింట్ సెక్రటరీ జైపాల్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌గౌడ్‌తో గౌరవాధ్యక్షుడు గంధం కరుణాకర్‌నాయుడు, చైర్మన్‌గా వరదాచార్యులను కమిటీలోకి ఆహ్వానించారు. సమావేశంలో కన్వీనర్ పరాశర్మ, కోశాధికారి కొడకండ్ల శ్రీధరాచార్యులు, నాగరాజు శర్మ, గ్రేటర్ అధ్యకుడు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పరశురామ్

విలీనం సరే.... మా సంగతేంటి ?

రక్షణ శాఖ మంత్రిని కలిసిన కంటోన్మెంట్ ఉద్యోగుల సంఘం

సికింద్రాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను పొరుగునే ఉన్న జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు అప్రమత్తమయ్యారు. జీహెచ్‌ఎంసీలో విలీనం జరిగితే కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల మహేందర్, ప్రధాన కార్యదర్శి పరశురామ్‌లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో రాజ్‌నాథ్‌సింగ్‌ను ఢిల్లీలో కలిసి వినతిపత్రం సమర్పించారు. విలీనం జరగకముందే ఉద్యోగుల విషయమై స్పష్టత ఇవ్వాలని కోరారు. కారుణ్య నియామకాల్లో 5శాతం వేకెన్సీ విధానం కాకుండా, ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న 125 ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించి అందరికీ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీరిలో ఎక్కువ మంది సఫాయి కర్మచారీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారున్నారని చెప్పారు. ఎక్కువ మంది కొవిడ్ సమయంలో సేవలు అందించి మరణించారని, మానవతాదృక్పథంతో ఆలోచించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో గల నల్లగుట్ట మెక్లోడ్‌గూడ గ్రౌండ్‌లోని కమ్యూనిటీ హాల్‌లో 9.50లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభిచారు. స్థానిక యువత ఈ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పక్కనే ఉన్న దంగల్ (వ్యాయమశాల)ను సందర్శించగా దంగల్ భవనం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

శిథిలావస్థకు చేరుకుందని నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, మాజీ కార్పొరేటర్ అతెల్లి మల్లికార్జున్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, వాటర్‌వర్క్స్ జీఎం వినోద్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అతెల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు నర్సింగం సతీష్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

దక్కన్ మానవ సేవా సమితి కార్యక్రమాలు అమోఘం

సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అందించే సేవా కార్యక్రమాలు ఎనలేనివని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశంసించారు. బుధవారం దక్కన్ మానవ సేవాసమితి ప్రతినిధులు వెస్ట్ మారేడుపల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదీన జరిగే నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా అధ్యక్షుడిగా ఎన్నుకోనున్న ధర్మవీర్‌ను ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌కు కమిటీ సభ్యులు పరిచయం చేశారు. ధర్మవీర్‌కు ఆయన శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్కన్ మానవ సేవా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కొంక రఘు మోహన్. సభ్యులు నర్సింగరావు, సిద్దులు, కమల్ కుమార్, ఆర్య సమాజ్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్, రాంగోపాల్‌పేట్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

మారేడుపల్లి : పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన నివాసం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌కు మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులు కాదని, కాలుష్య రహిత వాతావరణం, ఆరోగ్యవంతమైన జీవితం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ స్కూల్ డీన్ కల్పన, ప్రిన్సిపల్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న కల్పన తదితరులు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

చిలకలగూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ డివిజన్ హమాల్‌బస్తీ, కమ్యూనిటీ హాల్‌లో బుధవారం గృహ కార్మికుల పిల్లలకి దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో బియాన్ డోనర్ సంస్థ అందజేసిన నోట్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని, ఇంగ్లీష్‌తోపాటు కంప్యూటర్‌లో నైపుణ్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బియాన్ డోనర్ సంస్థ ప్రతినిధులు శివమణి, వెంకట్ మహిళా గృహ కార్మిక సంఘ నాయకులు సుజాత, శశికళ, పరమేశ్వరి, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కుమారుడిపై పోలీసులకు ఫిర్యాదు

బౌద్ధనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తమ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అసభ్య పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్న అడిక్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ సునీతాగౌడ్ కుమారుడు తరుణ్‌గౌడ్, అతని అనుచరుడు శివపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది బుధవారం వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అ విభాగం చైన్‌మెన్ జగన్, న్యాక్ ఇంజనీర్ అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌గుండు సమీపంలో ఓ భవన నిర్మాణాన్ని పరిశీలించేందుకు వెళ్లారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు కొలతలు తీసుకుంటుండగా కార్పొరేటర్ సునీతగౌడ్ అనుచరుడు శివ టౌన్‌ప్లానింగ్ చైన్‌మెన్ జగన్‌కు ఫోన్ చేసి మా అనుమతి లేకుండా అక్కడకు ఎందుకు వెళ్లారంటూ దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత కార్పొరేటర్ తనయుడు తరుణ్‌గౌడ్ చైన్‌మెన్ జగన్‌కు ఫోన్‌చేసి అసభ్యపదజాలంతో, చెప్పటానికి వీలులేని రీతిలో తిట్టారు. దీంతో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లటంతో వారి ఆదేశాలతో బాధిత చైన్‌మెన్ వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరించి, విధులకు ఆటంకం కలిగించి, దుర్భాషలాడిన కార్పొరేటర్ తనయుడు తరుణ్‌గౌడ్, అనుచరుడు శివపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారాసిగూడ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ కేసులో 8మంది అరెస్ట్

● విద్యా సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాం
● డ్రగ్స్ విక్రయిస్తే వెంటనే 712671111 నంబరుకు సమాచారం ఇవ్వండి
● పేర్లు గోప్యంగా ఉంచుతాం
● నార్త్ జోన్ డీసీపీ రష్మీపెరుమాల్



మత్తు పదార్థాల సరఫరాలో అరెస్టు అయిన నిందితులతో కార్ఖాన పోలీసులు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు

అడ్డగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారితోపాటు వినియోగిస్తున్న ఎనిమిది మందిని కార్ఖానా పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సికింద్రాబాద్ నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాల్, సాయి చైతన్యలు తెలిపిన వివరాల ప్రకారం... నార్త్‌జోన్ కార్ఖానా పోలీస్‌స్టేషన్‌లో గంజాయి, మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న లంగర్ హౌజ్‌కు చెందిన మహ్మద్ అక్రం, కార్ఖానాకు చెందిన ప్రణయ్, వెస్ట్ మారేడుపల్లికి చెందిన రోహన్ విలియమ్స్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. వీరి వద్ద నుంచి బోయిన్‌పల్లికి చెందిన భరణికుమార్, రోషన్‌సింగ్ ఓషాన్, ఆదిత్య నారాయణ రెడ్డి, అర్జున్ చౌదరి, నిఖిల్ రెడ్డి, సూర్య తేజ, సాయిచరణ్ రెడ్డి, సాయి పృథ్వీనాథ్ రెడ్డిలు మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్న వీరిపై పోలీసులు కేసులు నమోదుచేశారు. మాదకద్రవ్యాలను ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయన్న సమాచారం ఇంకా తెలియాల్సి ఉందని, విచారిస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీసీపీ శ్రీధర్, తిరుమలగిరి ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణలు ఉన్నారు.

విద్యా సంస్థలపై ప్రత్యేక నిఘా

నార్కోటిక్ బ్యూరో డీసీపీ సాయి చైతన్య

నగరంలో ఎక్కడైనా సరే విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు మాదకద్రవ్యాలు మత్తు వినియోగించిన విద్యార్థులపై చర్యలు తీసుకోకవడంతోపాటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. విద్యాసంస్థల యజమానులు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

అవసరమైతే విద్యా సంస్థల్ని రద్దు చేసేందుకు బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు లేఖ రాస్తామన్నారు. నగరంలో డ్రగ్స్ విక్రయించిన వారు ఎవరైనా సరే తమకు ఫోన్ నెంబరు 8712671111 ద్వారా సమాచారం ఇస్తే, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను ఉపయోగించే వస్తువులతోపాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఇండియన్ క్రిస్టియన్ డే

రెజిమెంటల్‌బజార్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ వేడుకలు నిర్వహించారు. యేసు క్రీస్తు యొక్క సువార్తను భారతదేశానికి తీసుకొచ్చిన సెయింట్ తోమా వర్ధంతిని క్రిస్టియన్ డేగా క్రైస్తవులు జరుపుకుంటారు. బుధవారం సికింద్రాబాద్ సెయింట్ థామస్ ఎస్‌పీజీ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కన్వీనర్ డాక్టర్ సామ్యూల్ ఎడ్వర్డ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయానంద్, గ్లోబల్ గ్లోరియస్ ఫౌండర్ రెవ డాక్టర్ గ్లోరీ ఆనంద, మట్టా థామస్ ఎడిసన్, కేఎం అంబేడ్కర్, నాగళ్ల పోచయ్య ఇజ్రాయిల్, బిషప్ భాస్కర్ ముల్కల, జెరూసలేం మత్తయ్య, బిషప్ థామస్, సువర్ణరాజ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



వేడుకలలో క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు

పరావస్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6న మెగా జాబ్‌మేళా

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థుల కోసం మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బోయిగూడ గుజరాతి భవన్‌లో 6(శనివారం)న నిర్వహించనున్న మేళాలో 50కి పైగా సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. ఐటీ, నాన్ ఐటీ, బీపీఓ, ఫార్మాసంస్థల్లో 4 వేలకు పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



ట్రోఫీలతో క్రీడాకారులు

చెస్ చాంపియన్ శ్రీరామ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి, క్రీడాప్రతినిధి): తెలంగాణ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను హైదరాబాద్‌కు చెందిన యు.శ్రీరామ్ ఆదర్శ్ కైవసం చేసుకున్నాడు. దాదాపు 150మందికి పైగా ప్లేయర్లు పాల్గొన్న ఈ పోటీలు ఎల్బీ స్టేడియంలోని యోగా హాల్‌లో జరిగాయి. శ్రీరామ్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, విఘ్నేష్ 6 పాయింట్లతో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. బాలికల విభాగంలో బేబీ శివాంశిక టైటిల్ సొంతం చేసుకోగా, గీతిక రన్నరప్‌గా నిలిచింది. రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ విజేతలకు ట్రోఫీలు బహూకరించారు.

సికింద్రాబాద్-సుబేదార్‌గంజ్ ప్రత్యేక రైళ్లు ఆగస్టు వరకు కొనసాగింపు

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్-సుబేదార్‌గంజ్ మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్లను ఆగస్టు 27వరకు కొనసాగించనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు (04121/04122) ప్రతీ గురువారం సికింద్రాబాద్ నుంచి, ప్రతీ శనివారం సుబేదార్‌గంజ్ నుంచి బయల్దేరుతాయని అధికారులు తెలిపారు.



కార్పొరేటర్ హేమలతను పరామర్శిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

కార్పొరేటర్ హేమలతకు తలసాని పరామర్శ

పద్మారావునగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలతను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. హేమలత మాతృమూర్తి అనసూయ బుధవారం ఉదయం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన బన్సీలాల్‌పేట్, బండమైసమ్మనగర్‌లోని నివాసానికి వెళ్లి అనసూయ పార్థీవదేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, హేమలత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేశన్, రాజు, ప్రేమ్‌కుమార్, రమణ, జ్ఞాని ఉన్నారు.



మధుయాష్కిగౌడ్ నుంచి నియామకపత్రాన్ని అందుకొంటున్న శివకుమార్‌లాల్

టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కోఆర్డినేటర్‌గా శివకుమార్‌లాల్

పద్మారావునగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా డాక్టర్ శివకుమార్‌లాల్ నియమింపబడ్డారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, ఏఐసీసీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

● నత్త నడకన ఏర్పాట్లు
● నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ
● ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం నిరీక్షణ

అమీర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న వైభవంగా జరుగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణంకు సంబంధించిన ఏర్పాట్లు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఆలయ అధికారుల అవగాహన లోపం, ప్రజాప్రతినిధుల పట్టింపులేమి వెరసి కల్యాణానికి 15 రోజుల ముందు నుంచే ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లు చకచక జరుగాల్సి ఉండగా ఎలాంటి ప్రచారాల ఆర్భాటాలు లేకుండా ఆలయ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాల్సిన వాటర్ వర్క్స్ అధికారులు బుధవారం ప్రారంభించారు. నెమ్మదిగా కొనసాగిస్తూ మురుగు వ్యార్థాలను రోడ్లపైనే పడవేస్తున్నారు. ఇకపోతే బల్కంపేట ఓలీ క్రాస్ స్కూల్‌కు వెళ్లే రహదారి నుంచి ఎస్ఎస్ బేకరీ వరకు మధ్యలో ఉన్న డివైడర్లలోని చెట్ల కొమ్మలను నరికి నడి రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా పడవేస్తున్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మృతి చెందడంతో నెల రోజుల వరకు ఆయన ఎలాంటి దైవ కార్యాలయాలకు వచ్చే



రంగులు వేయకపోవడంతో బోసిపోయి కనిపిస్తున్న ఎల్లమ్మ ఆలయం

వీలు లేకుండా పోయింది. దీంతో పలు శాఖల అధికారుల మధ్య సమన్వయం కొరవడింది. రోడ్ల భవనాల శాఖ అధికారులు సైతం ఈ పనులపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ తూతూ మంత్రంగా ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించి ఆపై పెద్దగా పట్టించుకుపోవడంతో ఇక్కడ ఏర్పాట్లు మందకొడిగా సాగుతున్నాయి.

నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ

ఎల్లమ్మ కల్యాణానికి 15 రోజుల ముందే ఉత్సవ కమిటీ ప్రారంభం కావాల్సి ఉండగా నేటికీ దాని ఊసే లేకుండాపోయింది. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఈ కమిటీని ముందస్తుగా ఏర్పాటుచేసి వారివారి బాధ్యతలను అప్పగిస్తూ నిరంతరం పర్యవేక్షించేవారు. ఈ సారి మాత్రం కేవలం 15 మందితోనే ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి వారి జాబితాను నేటికీ ప్రకటించలేదు. దీంతో అయోమయం నెలకొంది. ఈ కమిటీని ప్రకటించేందుకు దేవాదాయ శాఖ అధికారులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు.

కల్యాణం టికెట్లపై అయోమయం

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే దంపతుల కోసం ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు దీని టికెట్ ధరను రూ.2,500గా నిర్ణయించి విక్రయించేవారు. ఈసారి మాత్రం ఎన్ని టికెట్లు ఖరారు చేశారు. ఎంత మంది భక్తులకు విక్రయించారనే స్పష్టతలేకుండా పోయింది. స్థానికులు వెళ్లి తమకు కల్యాణం టికెట్లు కావాలని కోరితే పూర్తిగా విక్రయించినట్లు చెబుతున్నారు. దీంతో ఈవో, సుపరింటెండెంట్‌తో గొడవ పడుతున్నారు. ఇకనైనా ఇన్‌చార్జిమంత్రి పొన్నం ప్రభాకర్ రంగంలోకి దిగి ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై దృష్టి సారించి, ఉత్సవ కమిటీ ఏర్పాటుకు ఆమోదముద్ర వేయాలని పలువురు స్థానికులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.



ఖాళీ కట్టెలతో దర్శనమిస్తున్న స్వాగత తోరణాలు



ప్రధాన రహదారి వెంట పేరుకుపోయిన చెట్ల కొమ్మలు